www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 18 అక్టోబర్ 2025 | 5 | పశ్చిమ గోదావరి

పెన్షన్ల పంపిణీ బాధ్యత వద్దు

నగర పంచాయతీ కమిషనర్‌కు ఆశాల వినతి

ప్రజాశక్తి - ఆకివీడు

పెన్షన్ల పంపిణీ నుండి ఆశా వర్కర్లను తప్పించాలని ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన నగర పంచాయతీ కమిషనర్ కృష్ణమోహన్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కోశాధికారి లార్డెస్ కుమారి మాట్లాడుతూ నవంబర్ ఒకటో తేదీ నుండి పెన్షన్ల పంపిణీకి తమను నియమిస్తే బహిష్కరిస్తామని అధికారులకు తెలియజేశారు. ఇప్పటికే పని ఒత్తిడి ఎక్కువగా ఉందని, పలు రకాల యాప్‌లతో భారం పెరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బి.రాంబాబు, ఆశ నాయకులు తోట పద్మ, వై.రామలక్ష్మి, ఇ.కనకమహాలక్ష్మి, ఇంటి మార్గమ్మ, సిహెచ్.అశ్విని, కె.చిన్నాయమ్మ, నాగరాణి సిఐటియు నేత పెంకి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో.. రాజకీయం..!

- ఆర్ఎస్‌కెల్లో సిబ్బంది నియామకమంతా రాజకీయ నేతల కనుసన్నల్లోనే
- అర్హతతో సంబంధం లేకుండా నేతల అనుయాయులకే పీఠం
- ప్రతి రైతుసేవా కేంద్రంలోనూ ముగ్గురు సిబ్బందికి అవకాశం
- ధాన్యం కొనుగోలు రెండు నెలలు సొసైటీల నుంచి వీరికి జీతభత్యాలు
- ఏలూరు జిల్లాలో 240, పశ్చిమలో 265 ఆర్ఎస్‌కెల్లో సిబ్బంది నియామకాలు
- ఒత్తిళ్లతో తలలు పట్టుకుంటున్న వ్యవసాయాధికారులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ధాన్యం కొనుగోలు ప్రక్రియను సైతం రాజకీయ నాయకులు తమ గుప్పెట్లో పెట్టుకుంటున్న పరిస్థితి కన్పిస్తోంది. ఆర్ఎస్‌కెల్లో (రైతుసేవా కేంద్రాలు) తాత్కాలిక సిబ్బంది నియామకం సైతం అధికార పార్టీ నేతల కనుసన్నల్లో సాగుతోంది. అర్హతతో సంబంధం లేకుండా రాజకీయ నేతలు సూచించిన వారినే ఆర్ఎస్‌కెల్లో నియమిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సామర్థ్యం లేని నేతల అనుయాయులతో పని చేయించుకోవడం వ్యవసాయాధికారులకు సవాల్‌గా మారనుంది. వరిసాగులో ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు రాష్ట్రంలో ప్రత్యేక స్థానం ఉంది. అత్యధిక వరి సాగు ఈ రెండు జిల్లాల్లోనే సాగుతోంది. ప్రస్తుత ఖరీఫ్‌లో పశ్చిమలో 2.05 లక్షల ఎకరాల్లో వరిసాగు సాగగా, ఏలూరు జిల్లాలో దాదాపు రెండు లక్షల ఎకరాల్లో వరిసాగు ఉంది. రెండు జిల్లాల్లో మొత్తంగా 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని లెక్కలుగట్టి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు సైతం జరుగుతున్నాయి. నవంబర్ మొదటి వారం నుంచి ధాన్యం కొనుగోలుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ధాన్యం కొనుగోలులో ప్రధాన పాత్ర పోషించే ఆర్ఎస్‌కెల్లో సిబ్బంది నియామకంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏలూరు జిల్లాలో 240 ఆర్ఎస్‌కెలు ఉండగా, పశ్చిమలో 265 వరకూ ఉన్నాయి. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన మొత్తం ప్రక్రియ ఆర్ఎస్‌కెల ద్వారానే సాగుతోంది. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సవ్యంగా సాగేందుకు ఆర్ఎస్‌కెలో ఉండే అగ్రికల్చర్ అసిస్టెంట్‌కు సహాయం చేసేందుకు ప్రతియేటా తాత్కాలిక సిబ్బంది నియామకం జరుగుతోంది. తేమశాతం వంటివి పరిశీలించేందుకు టెక్నికల్ అసిస్టెంట్, ఆన్‌లైన్ ప్రక్రియ చేసేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్, ఒకరు లేక ఇద్దరు సహాయకులను మొత్తం ముగ్గురు లేక నలుగురిని నియమిస్తారు. అర్హతల ఆధారంగానే పౌరసరఫరాలశాఖ ఈ నియామకాలు చేపట్టాల్సి ఉంది. అందుకు విరుద్ధంగా సిబ్బంది నియామకం జరుగుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నేతలు ఎవరి పేరు చెబితే వారికే పీఠం

ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఆర్ఎస్‌కెల్లో నియమించే వారంతా రాజకీయ నాయకుల అనుయాయులే కావడం గమనార్హం. అర్హతతో సంబంధం లేకుండా రాజకీయ నేతలు ఎవరి పేరు చెబితే వారినే నియమిస్తున్నట్లు తెలుస్తోంది. ధాన్యం కొనుగోలు జరిగే రెండు నెలలు సిబ్బందికి జీతభత్యాలు సహకార సంఘాల నుంచే చెల్లిస్తారు. దీంతో రాజకీయ నాయకులు చెప్పినవారిని నియమించుకుంటూ జీతభత్యాలు కట్టబెడుతున్న పరిస్థితి కన్పిస్తోంది. ఆర్ఎస్‌కెల్లో సిబ్బంది నియామకం ఇప్పటికే పశ్చిమ గోదావరి జిల్లాలో పూర్తయినట్లు చెబుతుండగా, ఏలూరులో ఇంకా ప్రక్రియ పూర్తికావాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్ఎస్‌కెల్లో సిబ్బంది నియామకానికి సంబంధించి నిబంధనలను పౌరసరఫరాలశాఖ అధికారులు సైతం బయటపెట్టని పరిస్థితి ఉంది. ఆర్ఎస్‌కెల్లో సిబ్బంది నియామకాలకు సంబంధించి నిబంధనలు ఏమిటో, ఏవిధంగా నియమిస్తున్నారో ఏఒక్కరికీ తెలియని పరిస్థితి ఉంది. రాజకీయ నేతల అనుయాయులను నియమించడంతో ధాన్యం కొనుగోలులో వ్యవసాయాధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. ధాన్యం కొనుగోలులో నేతలు ఎవరికి చెబితే వారికే ప్రాధాన్యత ఇస్తూ ఆర్ఎస్‌కెల్లో నియమించిన సిబ్బంది ముందుకు సాగే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. ఆర్ఎస్‌కెల్లో నియమించుకున్న సిబ్బందికి శిక్షణ సైతం సక్రమంగా ఇవ్వడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఆ కారణంగానే ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు తలెత్తుతున్నట్లు తెలుస్తోంది. సిబ్బంది నియామకంపై ఉన్న నిబంధనలు ఏమిటో ఇప్పటికైనా అధికారులు బయటపెట్టాలని రైతులు కోరుతున్నారు.

రక్షణ గోడ నిర్మాణంలో నాణ్యత పాటించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం

ప్రజాశక్తి - నరసాపురం

పెదమైనవానిలంకలో సముద్రపు కోత నివారణకు చేపట్టిన రక్షణ గోడ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ పార్టీ నాయకులు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ నిర్మాణానికి నాసిరకం రాళ్లను వినియోగిస్తున్నట్లు స్థానికులు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. నిర్మాణ పనులపై ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ తగిన విధంగా లేదని విమర్శించారు. ఈ పనులకు 2022లో శంకుస్థాపన చేసినప్పటికీ ఇప్పటికీ 20 శాతం పనులు కూడా పూర్తి కాలేదని తెలిపారు. మొగల్తూరు, నరసాపురం మండలాల్లో సముద్ర తీరప్రాంతం 19 కిలోమీటర్ల మేర ఉందన్నారు. అయితే ప్రస్తుతం ఒక కిలోమీటరు మాత్రమే రక్షణ గోడ పనులు జరుగుతున్నాయన్నారు. మిగిలిన 18 కిలోమీటర్లు కూడా రక్షణ గోడ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు, మండల కార్యదర్శి జల్లి రామ్మోహన్‌రావు, గ్రామ కమిటీ సభ్యులు తిరుమాని వెంకటేశ్వరరావు, తిరుమాని రామకృష్ణ, తిరుమాని ఏడుకొండలు, శంకరపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సముద్ర గోడ పనులు పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విద్యుత్ స్ట్రగుల్ జెఎసి జిల్లా కన్వీనర్ శ్రీనివాస్

ఉద్యోగ, కార్మికుల పట్ల ప్రభుత్వం మొండివైఖరి వీడాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారామ్మోహన్‌రాయ్

విద్యుత్ శాఖ ఎస్ఇకి వినతి పత్రం అందజేస్తున్న నేతలు

ప్రజాశక్తి - భీమవరం

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని విద్యుత్ శాఖ స్ట్రగుల్ జెఎసి జిల్లా ఛైర్మన్ జె.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న విద్యుత్ ఎస్ఇ కార్యాలయం వద్ద కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు తెలంగాణలో చేసినట్లు సంస్థల్లో విలీనం చేసి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు జెఎల్ఎం గ్రేడ్-2 ఉద్యోగులకు సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలన్నారు. ఉద్యోగులకు రావాల్సిన నాలుగు డిఎ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు 2022 పిఆర్‌సి బకాయిలు, షిఫ్ట్ ఆపరేటర్లందరికీ ఒకే వేతనం, తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ప్రమాదాల్లో కార్మికులు చనిపోతే కనీసం పట్టించుకునే నాధుడు లేరని, ఇన్సూరెన్స్ పథకం ద్వారా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్ మాట్లాడుతూ న్యాయమైన సమస్యలపై విద్యుత్ కార్మికులు, ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. విద్యుత్ యాజమాన్యం ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై మొండి వైఖరి వీడి సానుకూలంగా చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమ్మె తదితర పోరాటాలకు సిఐటియు సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. అనంతరం విద్యుత్ శాఖ ఎస్ఇకి సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్, నేతలు బి.వాసుదేవరావు, ఎం.ఆంజనేయులు, ఎం.వైకుంఠరావు, డి.నాగేశ్వరరావు ఈ ఆందోళనకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ స్ట్రగుల్ కమిటీ నాయకులు వి.సుభాష్ చంద్రబోస్, జయ జానకి రాముడు, కె.శ్రీనివాసరాజు, జోసఫ్‌రాజు, ప్రసాద్, జె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు రూ.30 వేలు ఇవ్వాలి

ఆలిండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కర్రి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - భీమవరం

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం వల్ల నష్టపోతున్న ప్రతి ఆటో డ్రైవర్‌కు రూ.30 వేలు ఇవ్వాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కర్రి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో శుక్రవారం నిర్వహించిన ఆటో కార్మికుల ధర్నాకు ఆయన మద్దతు తెలియజేసి మాట్లాడారు. రాష్ట్రంలో 6.50 లక్షల మంది ఆటో డ్రైవర్లు ఉంటే కేవలం 2.90 లక్షల మందికి మాత్రమే ప్రభుత్వం పరిహారం అందించిందన్నారు. ఒక నెలలో ఆటో డ్రైవర్ ఆటో నడపడం ద్వారా రూ.20 వేలు సంపాదిస్తాడని, అయితే సంవత్సరానికి రూ.15 వేలు పరిహారం ఇస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం సరికాదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన రూ.15 వేలు పెనాల్టీలు, చలానులు కట్టడానికే సరిపోవని, మరి కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. డిగ్రీలు చదువుకుని ఉద్యోగాలు లేక బ్యాంకుల ద్వారా లోన్లు తీసుకుని ఆటోలు నడుపుకుంటున్నారన్నారు. వారు ప్రతినెలా కిస్తీలు కట్టడమే కష్టంగా ఉందని, ఈ పరిస్థితికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఇంటి సత్యనారాయణ మాట్లాడుతూ ఆటో కార్మికులందరికీ న్యాయం చేయకపోతే మరింత విస్తృతంగా పోరాటం చేస్తామన్నారు. రకరకాల పేరుతో ఆటో కార్మికుల దరఖాస్తులు స్వీకరించలేదని, కావాలనే ఆటో కార్మికుల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేయడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు చిన్న, సూరిబాబు, పంపన గోపి, స్వామి, సిఐటియు జిల్లా నాయకులు బి.వాసుదేవరావు, పివి.ప్రతాప్, ఎం.ఆంజనేయులు, ఎం.వైకుంఠరావు, దేగల నాగేశ్వరరావు, డి.త్రిమూర్తులు, చెల్లబోయిన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బస్టాండ్ లో ధర్నా నిర్వహిస్తున్న ఆటో కార్మికులు

సొసైటీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

27న విజయవాడ ధర్నా జయప్రదం చేయాలి

జిల్లా సహకార సంఘాలు, రూరల్ బ్యాంకు ఉద్యోగుల యూనియన్ పిలుపు

ప్రజాశక్తి - భీమవరం

కోపరేటివ్ సొసైటీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27న విజయవాడ ఆప్కాబ్ కార్యాలయం ఎదుట నిర్వహించబోయే ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా సహకార సంఘాల, రూరల్ బ్యాంక్ ఉద్యోగుల యూనియన్ డిమాండ్ చేసింది. భీమవరం డిసిసిబి బ్రాంచ్ వద్ద యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు పి.విజయభాస్కరరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. సొసైటీ ఉద్యోగుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్షంగా వ్యవహరిస్తుందని సమావేశం విమర్శించింది. 2019 నుంచి వేతన సవరణలు జరపకుండా గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం జాప్యం చేశాయని, కంప్యూటరీకరణ పేరుతో గత సంవత్సరం నుండి ఉద్యోగులపై మానసిక ఒత్తిడిని పెంచి పని భారాన్ని పెంచిందని పేర్కొంది. రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, సొసైటీలను నష్టపర్చే ప్రభుత్వ విధానాలను విడనాడాలని సమావేశం డిమాండ్ చేసింది. ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో పెద్దఎత్తున ఆందోళనకు సిద్ధంగా ఉండాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. జిఒ 36ను కచ్చితంగా వెంటనే అమలు చేయాలని, గ్రాట్యూటీని చట్ట ప్రకారం అమలు చేయాలని, 2019 తర్వాత నియమితులైన అందరినీ రెగ్యులర్ చేయాలని కోరారు. యూనియన్ గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్ మాట్లాడుతూ సొసైటీ ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, దీనికి వ్యతిరేకంగా ఉద్యోగులు చేపట్టే ఆందోళనకు పూర్తి మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణశాస్త్రి, కోశాధికారి నాగ పెద్దిరాజు, కన్వీనర్ నరసింహరాజు, నేతలు కృష్ణంరాజు, వెంకటేశ్వరరావు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యూనియన్ గౌరవాధ్యక్షులు రాజా రామ్మోహన్ రాయ్

త్వరలో ఆర్‌అండ్‌బి రోడ్లు వేస్తాం

సిపిఎం బృందానికి ఇఇ, డిఇ హామీ

ప్రజాశక్తి - వీరవాసరం

ప్రజల ప్రాణాలు కాపాడాలంటే నవుదూరు జంక్షన్ నుండి మడుగు పోలవరం లంక వరకు భారీ వాహనాలు వెళ్లకుండా ఆపాలని సిపిఎం జిల్లా నాయకులు జుత్తిగ నరసింహమూర్తి ఆర్‌అండ్‌బి ఇఇ, డిఇలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం భీమవరంలోని ఆయా అధికారుల కార్యాలయంలో సిపిఎం నాయకులు తాళ్లూరి రామలక్ష్మణ్, యాళ్లబండి నారాయణమూర్తితో కలిసి మండలంలోని రోడ్ల గురించి చర్చించారు. 2020 నుండి రోడ్లు వేయండి, ప్రజల ప్రాణాలు కాపాడండి అని సిపిఎం ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు, ధర్నాలు, పాదయాత్రలు చేయడంతో కొన్ని రోడ్లు వేశారని గుర్తు చేశారు. అయితే గత 16 నెలల కాలంలో రహదారులు చేపల చెరువులను తలపించేలా ఉన్నాయన్నారు. వీరవాసరం-బ్రాహ్మణచెరువు రోడ్డు, నవుదూరు-వేండ్ర రోడ్డు తక్షణం వేయాలన్నారు. నౌడూరు జంక్షన్ నుండి మడుగుపోలవరం రోడ్డుపై వెళ్లే స్కూలు బస్సులు, ఆటోలు, కాలేజీ బస్సులు, ఇతర వాహనాలు వేగంగా వెళ్తున్నాయని, సంబంధిత అధికారులు తక్షణం స్పందించి స్పీడ్ అదుపు చేయాలని విజ్ఞప్తి చేశారు. తోలేరు, వీరవాసరం, బాలేపల్లి, శృంగవృక్షం, పెర్కిపాలెం రోడ్లు వెంటనే వేయాలని కోరారు. లేకుండా ప్రజాందోళన చేపడతామని హెచ్చరించారు. దీనిపై స్పందించిన సదరు అధికారులు త్వరలోనే ఆర్‌అండ్‌బి రోడ్లు వేస్తామని నేతలకు హామీ ఇచ్చారు.

ఆర్‌అండ్‌బి అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం బృందం

చెరువులో తూడు, నాచు తొలగించాలని వినతి

గణపవరం: జల్లికాకినాడ తాగునీటి చెరువులో తూడు, నాచు తొలగించి తమకు తాగునీరందించాలని కోరుతూ శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి రామనాద్ రెడ్డికి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడారు. గ్రామానికి నాలుగెకరాల 60 సెంట్ల విస్తీర్ణంలో తాగునీటి చెరువు ఒక్కటే తమకు ఆధారమన్నారు. చెరువులో తూడు, నాచు, పెరిగి నీళ్ల రంగు మారాయని తెలిపారు. ఆ నీరు తాగడం వల్ల విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందనితెలిపారు. తమ గ్రామానికి జల జీవన్ నిధులు రూ.30 లక్షలు మంజూరై వాటితో కేశవరం వంతెన నుండి పైపులైన్లు ఏర్పాటు చేశారని అయితే ఇప్పటివరకు పైపులైన్ల ద్వారా తాగునీరు రాలేదని తెలిపారు. అధికారులు పట్టించుకోకపోవడంతో పైపులైన్లు నిరుపయోగంగా మారినట్లు తెలిపారు. ఈ నీరు తాగలేక టిన్ను రూ.20లకు కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. గతనెల 23న పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నారాయణకు చెప్పామని, చెరువు బాగుచేస్తామని హామీ ఇచ్చారని, అయినా సమస్య పరిష్కారం చేయలేదని తెలిపారు. తప్పని పరిస్థితుల్లో డిపిఒకు వినతిపత్రం అందజేశామని తెలిపారు. అలాగే పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అంజేశామని తెలిపారు. అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరారు.

కౌలురైతులకు 'సుఖీభవ' ఇవ్వాలి

తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన

ప్రజాశక్తి - నరసాపురం

మాట నిలబెట్టుకోని కూటమి ప్రభుత్వాన్ని కౌలు రైతులంతా నిలదీయాలని ఎపి కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు అన్నారు. కౌలురైతుల సమస్యలపై స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ కౌలురైతులకు నష్టం కలిగించేలా గత ప్రభుత్వం తెచ్చిన కౌలు చట్టాన్ని రద్దు చేసి కూటమి ప్రభుత్వం రూపొందించిన కౌలుచట్టాన్ని వెంటనే ఆమోదించాలని కోరారు. భూయజమానుల సంతకంతో సంబంధం లేకుండా ప్రభుత్వమే గుర్తింపు కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ పేరిట ఇచ్చే పెట్టుబడి సాయం తక్షణం కౌలురైతులకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌలురైతులు కవురు శ్రీనివాస్, నెక్కంటి శ్రీనివాస్, పిల్లి కామేశ్వరరావు, యాండ్ర హనుమంతరావు, కడలి ఆంజనేయులు, కవురు వానబాలుడు తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగ కల్పనే ప్రభుత్వ లక్ష్యం : ఆరిమిల్లి

పండుగలా జిల్లాస్థాయి యువజనోత్సవాలు

ప్రజాశక్తి - తణుకు

రాబోయే నాలుగేళ్లలో యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తణుకు ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. యువజన సర్వీసుల శాఖ, సెట్‌వెల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న జిల్లాస్థాయి యువజనోత్సవాలు శుక్రవారం స్థానిక ఎస్‌కెఎస్‌డి మహిళా కళాశాలలో ఘనంగా ప్రారంభ మయ్యాయి. ముఖ్యఅతిథి రాధాకృష్ణ మాటా్లడుతూ యువత ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నతస్థాయికి రావాలన్నారు. చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక అభివృద్ధి లభిస్తుందన్నారు. సెట్‌వెల్ సిఇఒ కెఎస్.ప్రభాకర్ మాట్లాడారు. సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి, జాయింట్ సెక్రటరీ చిట్టూరి వెంకట కృష్ణారావు, కళాశాల ప్రిన్సిపల్ యు.లక్ష్మిసుందరీబాయ్, నాయకులు వావిలాల సరళాదేవి, శివ, కొమ్మిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ

చీఫ్ జస్టిస్‌పై దాడిని ఖండిస్తూ నిరసనలు

ప్రజాశక్తి - పోడూరు

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని ఎంఎస్‌పి జిల్లా గౌరవాధ్యక్షుడు కనపాల పెద్దిరాజు, ఎంఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కవిటం ప్రధాన కూడలి, పోడూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద దాడిని నిరసిస్తూ దోషి రాకేష్ కిషోర్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్‌ఐ కందుల రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. తొలుత కవిటం కూడలి వద్ద నినదించారు. అనంతరం ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి జిల్లా గౌరవాధ్యక్షుడు కనపాల పెద్దిరాజు మాట్లాడారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో చదలవాడ మనోహర్, ఆకుమర్తి పెద్దిరాజు, తానేటి శేఖర్, తానేటి ఏసు, కండెల్లి సునీల్‌బాబు, ఆరుగొల్లు మాధవ, తానేటి దుర్గారావు, కొమ్మర నాని, కండెల్లి భాగ్యరత్నరాజు పాల్గొన్నారు.

మొగల్తూరు: సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యాన ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో కారుమంచి అశోక్, రాజేష్ మాట్లాడారు. అనంతరం డిటి సుగుణ సంధ్యకు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో బాలం శ్రీను, తెన్నేటి శేఖరం, మెరిపే మోజేసు తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం: సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడిని ఖండిస్తూ ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నేతలు నిరసన తెలిపారు. అంబేద్కర్ సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కారుమంచి అశోక్, తెన్నేటి శేఖర్ బాబు, జేమ్స్, కొడమంచిలి దాసు, బాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు పటిష్టమైన ఏర్పాట్లు

రైతుల సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ : జెసి

ప్రజాశక్తి - భీమవరం

ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్, ఆర్‌డిఒ కార్యాలయాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టరేట్లో శుక్రవారం పౌర సరఫరాలు, సహకార, రవాణా శాఖల అధికారులతో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో ధాన్యం సేకరణ ప్రారంభం కానున్న దృష్ట్యా సంబంధిత అధికారులు సత్వరమే ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అందుబాటులో ఉన్న గోనె సంచులు, ఇంకా కావాల్సిన గోనె సంచులు, వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సిబ్బంది శిక్షణ కార్యక్రమాలు, రైతులకు అవగాహనా కార్యక్రమాలు వంటి అంశాలపై చేపట్టిన చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణ సమయంలో రైతుల సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆర్‌డిఒ కార్యాలయాల్లోనూ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్‌డిఒ కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, డిఎస్‌ఒ ఎన్.సరోజ, సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ ఎమ్‌డి.ఇబ్రహీం, జిల్లా సహకార శాఖాధికారి మురళీకృష్ణ, జిల్లా రవాణాశాఖాధికారి ఎంవి.కృష్ణారావు, ఎఎస్‌ఒ ఎం.రవిశంకర్ పాల్గొన్నారు.

గోనె సంచులు అందుబాటులో ఉంచాలి

ఉండి: ఖరీఫ్ సీజన్లో రైతులు ధాన్యం పట్టుబడికి అవసరమైన గోనె సంచులు అందుబాటులో ఉంచేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఉండి రైతు సేవాకేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా తేమ శాతం తెలిపే మీటరు సరిగా పనిచేస్తుందా లేదా పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్, ఇన్‌ఛార్జి తహశీల్దార్ కూనపరాజు సూర్యనారాయణరాజు, వ్యవసాయ విస్తరణాధికారి కరణం పరంజ్యోతి, విఎఎలు లావణ్య, చంద్రబాబు, సొసైటీ సెక్రటరీ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలపై విస్తృత పోరాటాలు

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాసుదేవరావు

ప్రజాశక్తి - భీమవరం

పంచాయతీ కార్మికుల సమస్యలపై మరింత విస్తృతంగా పోరాటాలు నిర్వహించేందుకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకులు కష్ట జీవులను గుర్తించే స్థితిలో లేరని, కార్పొరేట్లు, పారిశ్రామికవేత్తలు, ఓటు బ్యాంకు తప్ప వారికి మరో ఊసే లేదని విమర్శించారు. ఈ దశలో పోరాటాలు తప్ప మరో మార్గం లేదన్నారు. పంచాయతీ కార్మికులు జిల్లా వ్యాప్త పోరాటాలు రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పంచాయతీ కార్మికుల పోరాటాలకు సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా మానుకొండ శివరాం, జిల్లా ప్రధాన కార్యదర్శిగా చింత రాజారెడ్డి, ఉపాధ్యక్షులుగా గోపిశెట్టి రాజాబాబు, సహాయ కార్యదర్శిగా సిర్ర కిరణ్, కోశాధికారిగా మల్లుల ఏసుబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఇంటి వెంకటేశ్వరరావుతో పాటు అన్ని మండలాల బాధ్యులతో నూతన కమిటీ ఎన్నికైందని గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.ఆంజనేయులు తెలిపారు.

ఇంటింటా ఫీవర్ సర్వే చేయాలి

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం పిహెచ్‌సి పరిధిలోని గ్రామాల్లో వైద్య సిబ్బంది ఇంటింటా ఫీవర్ సర్వే చేయాలని గణపవరం పిహెచ్‌సి సిహెచ్ఒ జాలాది విల్సన్‌బాబు అన్నారు. శుక్రవారం వరదరాజపురంలో జరిగిన డ్రైడే డ్రైడే సందర్భంగా జరిగిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ఆసుపత్రి పరిధిలోని అన్ని సచివాలయాల్లో ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. తమ సిబ్బంది ఎన్‌సిడిసిడి వైద్య పరీక్షలు చేస్తున్నారన్నారు. ఇంటి పరిసరాల్లో చెత్త నిల్వలు లేకుండా పాడిగా ఉంచుకుంటే దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి వి.ప్రశాంతి, ఎఎన్ఎం యు.ఎస్తేర్ మేరి, హెల్త్ అసిస్టెంట్ ఎం.నల్లయ్య, 104 సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతి లేకుండా బాణసంచా విక్రయిస్తే చర్యలు

ఎస్ఐ వెంకట సురేష్

ప్రజాశక్తి - నరసాపురం

అనుమతులు తీసుకోకుండా ఎవరైనా బాణసంచా విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని నరసాపురం రూరల్ ఎస్ఐ టి.వెంకట సురేష్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా బాణసంచా తయారు చేయడం, విక్రయించడం, నిల్వ చేయడం చట్టరీత్యా నేరమన్నారు. దీపావళి సందర్భంగా అన్ని ప్రాంతాల్లో ప్రత్యేక పోలీస్ నిఘా పెట్టామన్నారు. విక్రయదారులు చట్ట ప్రకారం పక్కాగా నిబంధనలు పాటించాలని ఎస్ఐ తెలిపారు. ఇప్పటికే మండలంలోని సరిపల్లి, చిట్టవరం గ్రామాల్లో నిర్వహిస్తున్న బాణసంచా దుకాణాల్లో తనిఖీలు చేపడుతున్నామన్నారు. ఎక్కడైనా అక్రమంగా బాణసంచా నిల్వచేసినా, తయారు చేసినా 100, 112 నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

బాణసంచా విక్రయించే వ్యాపారులు తాత్కాలిక లైసెన్స్ తీసుకున్న తరువాతే షాపులు ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో కేసులు నమోదు చేస్తామని ఆర్‌డిఒ దాసిరాజు హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్‌లో తాత్కాలిక దుకాణాల ఏర్పాటుకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ప్రతి షాపు వద్దా విధిగా ఇసుక, నీళ్ల బకెట్లు ఉండాలన్నారు. దుకాణాల వద్ద నో స్మోకింగ్ బోర్డులు పెట్టాలన్నారు. నిరంతరం రెవెన్యూ, ఫైర్, పోలీసులు తనిఖీలు చేయాలన్నారు. ఆయన వెంట కమిషనర్ అంజయ్య, తహశీల్దార్ ఐవివి సత్యనారాయణ, సిఐ యాదగిరి, ఫైర్ అధికారి భాస్కర్ రామమ్, సిబ్బంది పాల్గొన్నారు.

పాలకొల్లు : పట్టణంలోని బాణసంచా షాపులను ఆర్‌డిఒ దాసిరాజు శుక్రవారం పరిశీలించారు. అక్రమంగా మందు సామగ్రి నిల్వ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట తహశీల్దార్ దుర్గాప్రసాద్, అగ్నిమాపక అధికారి వైవి జానకీరామ్, దుకాణాల సంఘం అధ్యక్షులు కె.కృష్ణ పాల్గొన్నారు.

మొగల్తూరు : బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసుకునేవారు జాగ్రత్తలు పాటించాలని తహశీల్దార్ కె.రాజు కిషోర్ సూచించారు. దీపావళి పండుగను పురస్కరించుకుని బాణసంచా విక్రయదారులు ఏర్పాటు చేసే దుకాణ స్థలాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యాపారులు బాణసంచా విక్రయాలు ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా నిర్వహించాలన్నారు. జాతీయ రహదారిని అనుకుని ఉన్న కుళాయి చెరువు వద్ద ఖాళీ స్థలాల్లో దుకాణాలు ఏర్పాటు చేయాలని, ప్రతి దుకాణం వద్దా ఇసుక, నీరు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అగ్ని మాపక, రెవెన్యూ, పోలీస్ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు. ఆయన వెంట ఫైర్ ఆఫీసర్ భాస్కర్, ఆర్ఎ రూజ్వెల్ట్ పాల్గొన్నారు.

చెత్త ద్వారా సంపద తయారీ

ప్రజాశక్తి - కాళ్ల

ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమం పక్కాగా చేపట్టాలని, చెత్త ద్వారా సంపదను సృష్టించవచ్చని డిపిఆర్‌సి ఎడ్వర్డ్ తెలిపారు. ఏలూరుపాడు గ్రామం లోకల్ ట్రైనింగ్ సెంటర్‌లో కాళ్ల, ఆకివీడు మండలం సిఆర్‌పిలకు తడి, పొడి చెత్త గురించి అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్‌సి ఎడ్వర్డ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందజేసిన ప్లాస్టిక్ డబ్బాలు వినియోగిస్తూ తడి, పొడి చెత్తను వేరు చేయాలన్నారు. గ్రీన్ అంబాసిడర్ వచ్చినప్పుడు తప్పనిసరిగా చెత్తను వారికి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి భూపతిరాజు వెంకట జగ్గరాజు, ఎంపిటిసి చిన్నాపరపు రాంబాబు, పంచాయతీ సెక్రటరీ ఎస్.అరుణాదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

ప్రజాశక్తి - నరసాపురం

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించొచ్చని మండల ఇన్‌ఛార్జి ఎస్.మాధవి అన్నారు. శుక్రవారం గొందిలో ప్రకృతి వ్యవసాయంలో రైతులు జీవన ఎరువులను దోమ, పొడ, తాటకు తెగులు, మెడ వెరుపు తెగులకు డ్రోన్ ద్వారా స్ప్రే చేశారు. అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వైపు రైతుల మొగ్గు చూపుతున్నారన్నారు. డ్రోన్లతో పిచికారీ చేయడం వల్ల సమయంతో పాటు డబ్బు కూడా ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పి ప్రేమలత పాల్గొన్నారు.

బాలికలు ఆకర్షణలకు లోనవ్వొద్దు

ప్రజాశక్తి - నరసాపురం

లెనిన్ హైస్కూల్లో అంతర్జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి ఎం.సోని అధ్యక్షత వహించారు. సిడిపిఒ బి.ఊర్మిళ మాట్లాడుతూ బాలికలు ఆకర్షణలకులోను కాకూడదని, విద్యలో రాణించాలని సూచించారు. ఎంఇఒ పుష్పరాజ్యం మాట్లాడుతూ దేశాభివృద్ధికి బాలికల చదువు చాలా ముఖ్యమన్నారు. ఎంపిడిఒ వీరభద్రరావు మాట్లాడుతూ చదువుకున్న బాలిక సమాజానికి వెలుగునిస్తుందన్నారు. ఎంపిపి మాట్లాడుతూ సోని బాలికలను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ కె.నాగిని మాట్లాడుతూ ఆడపిల్లల పుట్టుక పట్ల తల్లిదండ్రుల ధోరణి మారాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎన్.పద్మావతి, సిహెచ్ దుర్గాభవాని పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్ : కిశోర బాలికలు ఆరోగ్యం, చదువుపై శ్రద్ధ వహించాలని సిడిపిఒ ఉమ తెలిపారు. 8 వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం ముగింపు వేడుకలు, అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఎంపిడిఒ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు యలమంచిలి, పాలకొల్లు మండలాల్లోని కిశోర బాలికలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పాలకొల్లు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సిడిపిఒ ఉమ మాట్లాడారు. ఎంపిడిఒ ఉమా మహేశ్వరరావు, డిప్యూటీ ఎంపిడిఒ టి.మూర్తిబాబు, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, ఎంఇఒ ఆర్ఎన్‌వి ఎస్.గంగాధరశర్మ పాల్గొన్నారు.

కల్తీలేని ఆహారాన్ని అందించాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

అధికారులు కల్తీ ఆహారంపై ఉక్కుపాదం మోపాలని ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ఆహారం ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కార్యక్రమంపై కరపత్రాన్ని శుక్రవారం ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కల్తీలేని ఆహారాన్ని అందించాలన్న కృతనిశ్చయంతో అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణకు అధికారులు ప్రతి ఒక్కరూ పాటుపడుతున్నారని తెలిపారు. ప్లాస్టిక్ రహిత సమాజం నెలకొల్పేందుకు అనునిత్యం అధికారులు కృషి చేయాలన్నారు. ఎక్కడబడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలను పారవేయరాదని అటువంటి వారిపై రూ.10 వేలు జరిమానా విధించబడుతుందని సూచించారు. హోటళ్లలో ఫుడ్ కలర్స్ వినియోగించరాదన్నారు. టేస్టింగ్ సాల్ట్ వినియోగించరాదని సూచించారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్‌వి.నాగేశ్వరరావు, ఎస్ఐ నాగరాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజలను చైతన్య పర్చేందుకే సిఆర్‌పిలు

తాడేపల్లిగూడెం: ప్రజలను చైతన్య వంతులను చేసి చెత్త నుంచి సంపద తయారీ చేసే ప్రక్రియకు పునర్జీవం పోసేందుకు గ్రామస్థాయిలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఇన్‌ఛార్జి డిఎల్‌డిఒ జివికె మల్లికార్జునరావు పేర్కొన్నారు. శుక్రవారం మారంపల్లిలో ఎల్టిసి సెంటర్ వద్ద తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలాలకు చెందిన గ్రామాల వారి ఎంపిక చేసిన క్లాసెస్ రిసోర్స్ పర్సన్ల శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రజల నుంచి పారిశుధ్యంపై భాగస్వామ్యం కోరేందుకే ఈ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఎంపిడిఒ చంద్రశేఖర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి వారిని ఆరోగ్యవంతులుగా చేయడం సిఆర్‌పిల చేతుల్లో ఉందన్నారు. పెంటపాడు ఎంపిడిఒ వివిఎస్.రాంప్రసాద్, ఉప సర్పంచి సరిపల్లె చిట్టిబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్‌సి రిసోర్స్ పర్సన్ కెకె.విశ్వనాథ్, సిఆర్‌పిలకు శిక్షణ ఇచ్చారు. డిఎల్‌డిఒ కార్యాలయ పర్యవేక్షకులు టి.శేషగిరి, ఎంఆర్‌సి ఎం.రవికిరణ్, కార్యదర్శి పూడి సరస్వతి, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

నేడు ఎంఎంసి పాలకవర్గ ప్రమాణస్వీకారం

హాజరుకానున్న మంత్రులు అచ్చెన్నాయుడు, శ్రీనివాస్ వర్మ, సుభాష్ - ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి రామానాయుడు

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం ఉదయం 10 గంటలకు ఘనంగా జరగనుంది. వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, వాసంశెట్టి సుభాష్, పలువురు మంత్రులు, ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు హాజరుకానున్నారు. కార్యక్రమానికి సంబంధించి భారీ ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఏర్పాట్లను శుక్రవారం మంత్రి రామానాయుడు దగ్గరుండి చూసుకున్నారు. పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ముందుగా ఉదయం 9 గంటలకు మంత్రి కార్యాలయం నుంచి భారీ ఊరేగింపుగా బయలుదేరి పూలపల్లి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తారు. అక్కడి నుంచి ఎఎంసి సభా ప్రాంగణానికి చేరుకుంటారు. కమిటీ పాలకవర్గ ఛైర్మన్‌గా కోడి విజయభాస్కర్, డైరెక్టర్లుగా దాసరి రత్నం రాజు, కలిదిండి రామచంద్ర రాజు, బిట్ట లక్ష్మీనారాయణ, జడ్డు లక్ష్మీతులసి అమ్మాజీ, సానబోయిన శ్రీనివాసరావు, రాయి శ్రీనివాస్, నీలం నారాయణమూర్తి తదితరులు ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు, టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులతో పాటు ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రామానాయుడు కోరారు. ఆయన వెంట మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్, ఎఎంసి ఛైర్మన్ కోడి విజయభాస్కర్, నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, పీతల శ్రీనివాస్ పాల్గొన్నారు.

రూ.2.5 కోట్లతో రోడ్డు అభివృద్ధి : ఎంఎల్ఎ పితాని

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఆచంట నియోజకవర్గంలోని పోలమూరు నుంచి నౌడూరు వరకూ ప్రధాన రహదారి అభివృద్ధి పనులు రూ.2.5 కోట్ల వ్యయంతో సత్వరం చేపట్టనున్నట్లు ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం మండలంలోని పోలమూరులో పల్లెపల్లెకూ మన పితాని కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం కుల, మత, ప్రాంత, పార్టీ భేదాలు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తోందన్నారు. రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్, అన్నదాత సుఖీభవం, ఆటో సోదరులకు సంవత్సరానికి రూ.15,000, పింఛన్ రెట్టింపు వంటి హామీలను అమలు చేస్తోందని చెప్పారు. గ్రామంలోని తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.20 లక్షలతో ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో 75కు పైగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలమూరులో లోఓల్టేజీ సమస్యను కూడా పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామన్నారు. హరిజన శ్మశానవాటికకు వెళ్లే ప్రధాన రహదారి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించినట్లు చెప్పారు. డ్రెయినేజీ, సీసీ రోడ్డను దశలవారీగా అభివృద్ధి చేస్తామని, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని, ఖాళీగా ఉన్న స్కూల్ భవనాలను వినియోగించుకోవాలని ఆయన అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వెలగలబుల్లి రామిరెడ్డి, చింతపల్లి రామకృష్ణ, తోరం వెంకన్నబాబు, సొసైటీ ఛైర్మన్ కండిబోయిన శ్రీనివాస్, తహశీల్దార్ వై.రవికుమార్, ఎంపిడిఒ ఎన్ఎస్‌జె.కృష్ణమూర్తి, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

మత్స్యపురి సొసైటీకి పూర్వ వైభవం తేవాలి

ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎంఎల్ఎ అంజిబాబు

వీరవాసరం: మత్స్యపురి సొసైటీకి పూర్వ వైభవం తీసుకురావాలని భీమవరం ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. మత్స్యపురి సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఎల్ఎ మాట్లాడుతూ సొసైటీ నుంచి రూ.8 కోట్లు రైతులకు అందజేస్తే అందులో ఒకే రైతు నుంచి రూ.మూడు కోట్ల రుణం తిరిగి వసూలు చేయాల్సి ఉందన్నారు. దమ్ము, ధైర్యంతో ఆ రుణాన్ని ప్రస్తుత పాలకవర్గం రికవరీ చేసి నిజమైన రైతులకు సొసైటీని ఉపయోగపడే విధంగా గాడిలో పెట్టి ఆ తరువాతే తన వద్దకు రావాలని ఎంఎల్ఎ ఆదేశించారు. సొసైటీ అంటే ఏ ఒక్కరిదీ కాదని, అది ప్రజలదని గ్రహించాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక ఎంఎల్ఎ మత్స్యపురిలో దాడి చేశారన్నారు. అటువంటి నాయకుడుకి ఎందుకు సపోర్టు చేయాలని ప్రశ్నించారు. అలాగే గ్రామంలోని 32 మందిపై ఉన్న కేసులు తీసేయడానికి ప్రయత్నిస్తానన్నారు. మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ మిగతా సొసైటీల వల్లే మత్స్యపురి సొసైటీని చక్కదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం త్రిసభ్య కమిటీ ఛైర్మన్‌గా పుప్పాల వెంకట నరసింహారావు (బాలాజీ), సభ్యులుగా కత్తుల పద్దారావు, చింతపల్లి వెంకటేశ్వరరావు ప్రమాణస్వీకారం చేశారు. అలాగే శ్రీ ఉమా అగస్త్యేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్‌గా దొంగ చింతారావు, శ్రీభూదేవి సమేత జనార్ధన స్వామి దేవస్థానానికి దేవిరెడ్డి రామకృష్ణతో పాటు కమిటీ సభ్యులు ప్రమాస్వీకారం చేశారు. సిఐఒ అడపా నాగరాజు, సర్పంచి కారిపెల్లి శాంతిప్రియ, ఎపి మహిళ సహకార ఆర్థిక కార్పొరేషన్ ఛైర్మన్ పీతల సుజాత, జనసేన జిల్లా అధ్యక్షులు కొటికలపూడి చినబాబు, ఎఎంసి ఛైర్మన్ కలిదిండి సుజాత, ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని చంద్రశేఖర్, వీరవాసరం నీటి సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ ఆకుల లీలాకృష్ణమూర్తి, ఎఎంసి డైరెక్టర్ చింతా కనకయ్య, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ హరిబాబు, చక్రపాణి పాల్గొన్నారు.

శ్మశానవాటికలో షెడ్డు నిర్మాణం వేగవంతం

ప్రజాశక్తి - ఉండి

శ్మశానవాటికలో అంత్యక్రియల అనంతరం వేచి ఉండేందుకు అవసరమైన షెడ్ నిర్మాణ పనులను వేగవంతం చేసినట్లు వాండ్రం గ్రామ సర్పంచి దాసరి వెంకటకృష్ణ అన్నారు. శుక్రవారం వాండ్రంలోని శ్మశానవాటికలో రెండు లక్షల రూపాయలు సొంత నిధులతో షెడ్ నిర్మాణ పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ కాలనీలో ఇల్లు నిర్మించుకునే వారికి గతంలో ప్రతి లబ్ధిదారునికి తన తల్లి దాసరి లక్ష్మి నరసమ్మ పేరిట రూ.20,000 సొంత నిధులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే నిర్మాణ దశలోనే ఉండిపోయిన హెల్త్ క్లినిక్ భవనానికి దాతలను సమీకరించి తన సహకారంతో హెల్త్ క్లినిక్ భవన నిర్మాణానికి పూనుకున్నట్లు ఆయన తెలిపారు. అంత్యక్రియల కోసం వెళ్లే గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులు తన దృష్టికి తీసుకొచ్చారని, వారు వేచి ఉండేందుకు అవసరమైన విశ్రాంతి గది ఏర్పాటు చేసేందుకు రూ.2 లక్షలల సొంత నిధులను వెచ్చించడం జరుగుతుందని, త్వరలోనే షెడ్డు నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని తెలిపారు.

పూర్వ విద్యార్థుల నమోదులో పాల్గొనాలి

ప్రజాశక్తి - పెనుమంట్ర

పెనుగొండ ఎస్‌వికెపి కెఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరిలో జరగనున్న స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా పూర్వ విద్యార్థుల నమోదు కార్యక్రమం మండలంలోని మార్టేరు వేదికగా శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా మార్టేరులో నాలుగు రోడ్ల సెంటర్లో పూర్వ విద్యార్థుల నమోదు కేంద్రం ఏర్పాటు చేసి కాలేజీలో ఇంటర్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు పూర్తిచేసిన అనేక మంది పూర్వ విద్యార్థులు నమోదు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కలిదిండి రామచంద్రరాజు మాట్లాడుతూ కళాశాలలో విద్యను అభ్యసించిన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, జనవరిలో జరగనున్న స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొని జయప్రదం చేసి కళాశాలను వందేళ్ల ఉత్సవానికి సిద్ధం చేయాలని కోరారు. ప్రిన్సిపల్ వైవివి.అప్పారావు, కళాశాల పాలక వర్గ అధ్యక్షులు తాడి నాగిరెడ్డి మాట్లాడారు. పూర్వ విద్యార్థులు రంకిరెడ్డి రామ్మోహన్‌రావు, కడలి సుబ్రహ్మణ్యం, కర్రి వేణుబాబు, సత్తి సుబ్బన్నరెడ్డి, ఉన్నమట్ల ముని బాబు పాల్గొన్నారు.

అక్రమ అరెస్ట్‌లకు నిరసన

ప్రజాశక్తి - పాలకొల్లు

సాక్షి యాజమాన్యంపై, ఎడిటర్ ధనుంజయరెడ్డిపై అక్రమ కేసులు పెట్టడం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న కక్ష సాధింపు చర్యలకు నిరసనగా పాలకొల్లు ప్రెస్ క్లబ్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి డిప్యూటీ తహశీల్దార్ నున్నబోయిన దుర్గకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు విన్నకోట వెంకటరమణ, కార్యదర్శి ఎంఎన్‌వి సాంబశివరావు, కోశాధికారి తోట త్రిమూర్తులు, ఎపియుడబ్ల్యూ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు పిటి వెంకటేశ్వరరావు, సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు.

ఆకివీడు : నాలుగు రోజులుగా సాక్షి ఎడిటోరియల్ కార్యాలయం, ఎడిటర్‌పై జరుగుతున్న పోలీసుల అక్రమ చర్యలకు నిరసనగా శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద పాత్రికేయులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. పాత్రికేయులు జి.వెంకటేశ్వరరావు, భీమనాదం రామకోటేశ్వరరావు, శివాజీ, రతన్‌రాజు, నోబుల్, ఉన్నం ప్రసాద్, మోటుపల్లి మధు సాగర్, ఆదిశేషు అగ్నిహోత్రుల రాఘవ, కృష్ణ, సర్కార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం సివిల్ సప్లయిస్ డిటి ఇన్‌ఛార్జి ఆంజనేయులుకు వినతి పత్రం అందజేశారు.

కాలుష్య రహిత సమాజాన్ని స్థాపించాలి

ఆకివీడు: భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన కాలుష్య రహితమైన సమాజాన్ని అందించాలని దుంపగడప వివి.గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.శారద పిలుపునిచ్చారు. కళాశాలలో శుక్రవారం స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రలో భాగంగా రెన్యువల్ ఎనర్జీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలుష్య రహిత సమాజం కోసం సహజ వనరులను వినియోగించుకోవాలన్నారు. డాక్టర్ సిహెచ్ అనిల్ మాట్లాడారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలి

నరసాపురం: మండలంలోని సీతారామపురం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజ్‌లోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విభాగం ఆధ్వర్యంలో డేటా వ్యాలీ ఇండియా ప్రయివేటు లిమిటెడ్, విజయవాడ సంస్థ సహకారంతో మూడు రోజుల పైథాన్ హ్యాండ్స్ - ఆన్ వర్క్‌షాప్, ఒక రోజు హ్యాకథాన్ విజయవంతంగా నిర్వహించారు.

స్వర్ణాంధ్ర కళాశాల యాజమాన్యం, విద్యార్థులు

ఈ వర్క్‌షాప్ అక్టోబర్ 13 నుండి 16వ తేదీ వరకూ జరిగింది. విద్యార్థులకు పైథాన్ ప్రోగ్రామింగ్, డేటా విశ్లేషణ, మరియు రియల్ టైమ్ సమస్యల పరిష్కారం వంటి అంశాలలో ప్రాక్టికల్ అనుభవాన్ని అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. నాలుగో రోజు హ్యాకథాన్ నిర్వహించారు. ఇందులో విద్యార్థులు వర్క్‌షాప్‌లో నేర్చుకున్న అంశాలను ఉపయోగించి వాస్తవ సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు ప్రతిపాదించారు. ఆటోమేషన్, డేటా విజువలైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ప్రాజెక్టులతో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలను విద్యార్థులు ప్రదర్శించారు. వాలెడిక్టరీ సెషన్‌లో, హ్యాక్‌థాన్ విజేతలకు సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్ అందజేశారు. ఎఐఎంఎల్ విభాగం భవిష్యత్తులో కూడా విద్యార్థులలో ఆవిష్కరణాత్మక ఆలోచన, నైపుణ్యాభివద్ధి పెంపొందించే కార్యక్రమాలను కొనసాగిస్తామని డైరెక్టర్ అడ్డాల శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ కెవి.సత్యనారాయణ, ట్రెజరర్ కె.వెంకటేశ్వరస్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, కళాశాల ప్రిన్సిపల్ ఎస్.సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ ఎ.గోపీచంద్ పాల్గొన్నారు.

విద్యార్థినులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

ప్రజాశక్తి - పాలకొల్లు

దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన నూతన విద్యార్థినుల పరిచయ కార్యక్రమంలో తెనాలి, సెయింట్ జోసెఫ్ హైస్కూల్ డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ అరుణలత మాట్లాడుతూ మూడు ముఖ్యమైన పదాలు ప్లీజ్, సారీ, థాంక్యూ అనే పదాలను లక్ష్యసాధన కోసం ఎలా ఉపయోగించాలి అనే విషయాలను వివరించారు. గోదావరి సిండికేట్ పాలకొల్లు చార్టెడ్ అకౌంటెంట్ హరిత మాట్లాడారు. విద్యార్థినులు అప్‌డేట్ అయితేనే మెరుగైన అవకాశాలు పొందుతారన్నారు. ప్రిన్సిపల్ శోభారాణి మాట్లాడారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

దస్తావేజులు పోయినవి

ఏలూరు జిల్లా, పెదవేగి మండలం, రాయన్నపాలెం గ్రామానికి చెందిన పామర్తి రాధాకృష్ణ, తండ్రి: ఏడుకొండలు అను నేను నా పొలానికి సంబంధించిన దస్తావేజులు తీసుకొని జిరాక్స్ తీయించడానికి రాయన్నపాలెం గ్రామం నుంచి విజయరాయి గ్రామానికి సైకిల్‌పై వెళుతుండగా మార్గమధ్యంలో పొలం దస్తావేజు పత్రాలు పడిపోయాయి. నేను విజయరాయి వెళ్లి చూసుకోగా దస్తావేజు పత్రాలు కనిపించలేదు. వెనక్కి వెళ్లి దారిలో చూసినప్పటికీ అవి కనిపించలేదు. ఎవరికైనా దస్తావేజులు దొరికినట్లైతే తెలియపరచవలసిందిగా కోరుచున్నాను. దస్తావేజు నంబర్లు ఖాతా నెంబర్ : 729, సర్వే నంబర్ : 287/1 విస్తీర్ణం :1.01 ఎకరాలు

పామర్తి రాధాకృష్ణ
తండ్రి: ఏడుకొండలు
రాయన్నపాలెం, పెదవేగి మండలం
సెల్ నెం: 94418 29934

శ్రీకృష్ణదేవరాయలకు నివాళి

ప్రజాశక్తి - పాలకొల్లు

సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీకృష్ణదేవరాయల 496వ వర్ధంతి కార్యక్రమం స్థానిక గాంధీ బొమ్మల సెంటర్లోని రాయల విగ్రహం వద్ద శుక్రవారం నిర్వహించారు. శ్రీ కృష్ణదేవరాయ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యర్రంశెట్టి వెంకట రత్నం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. రాయలు విగ్రహానికి ముఖ్యఅతిథులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా యర్రంశెట్టి వెంకటరత్నం మాట్లాడుతూ రాయల పాలనలో సకల జనులు సుఖసంతోషాలతో రోజూ పండుగలా ఉండేవారని చెప్పారు. విజయనగర సామ్రాజ్యాన్ని సుస్థిరపర్చి, విస్తరించి, ఓటమి ఎరగని వీరాధి వీరుడని తెలిపారు. ముఖ్యవక్తలు యుకెఎస్‌సి గవర్నర్ పెనుమాక రామ్మోహన్, కాపు సంఘం జిల్లా అధ్యక్షులు చినమిల్లి వెంకట్రాయుడు, నియోజకవర్గం కన్వీనర్ వంగా నరసింహారావు, యుకెఎస్‌సి కానూరి ప్రభాకర్, సెక్రటరీ గుండుమోగుల వీరాస్వామి మాట్లాడారు. మండెల ఫణి, రాయి సూరిబాబు, కొండ్రెడ్డి సూరిబాబు, చవాకుల నరేష్, మంగిన సాయి, పశ్యావుల రవి కుమార్ పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

ఏలూరు జిల్లా, ముసునూరు మండలం, కాట్రేనిపాడు గ్రామానికి చెందిన దేవరపల్లి సురేష్, తండ్రి: వెంకటేశు అనే వెంకటేశ్వరరావు అను నేను నా పొలం దస్తావేజులు నెం: 1364/2017 దస్తావేజులు తీసుకొని జిరాక్స్ నిమిత్తం కాట్రేనిపాడు నుండి ముసునూరు వెళ్ళివస్తుండగా, మార్గమధ్యంలో జారి పడిపోయాయి. ఎంత వెతికినా దొరకలేదు. కావున ఎవరికైనా దొరికిన యడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

దేవరపల్లి సురేష్
తండ్రి: వెంకటేశ్వరరావు
కాట్రేనిపాడు, ముసునూరు మండలం
సెల్ నెం: 90100 88189

నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లు బహూకరణ

నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లు, అప్లికేషన్ ఫామ్స్, ఎస్‌టియు క్యాలెండర్లు అందిస్తున్న ఎస్‌టియు నాయకులు

ప్రజాశక్తి - కాళ్ల

మండలంలోని 30 మంది నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లు బహూకరించామని ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పెన్మెత్స ఆర్‌విఎస్.సాయివర్మ తెలిపారు. మండలంలో ఎస్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. డిఎస్‌సి 2025లో మండలంలో వివిధ పాఠశాలల్లో నూతన ఉపాధ్యాయులుగా నియమితులైన 27 మంది స్కూల్ అసిస్టెంట్లకు, ముగ్గురు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ వారికి నూతన సర్వీస్ రిజిస్టర్లు, అప్లికేషన్ ఫామ్స్, ఎస్‌టియు క్యాలెండర్లు అంద జేశారు. నూతన ఉపాధ్యాయులను ఎస్‌టియులోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వీరమల్లు జనార్దన్‌రావు, జిల్లా కార్యదర్శి సిహెచ్ మోహన్‌బాబు, మండల అధ్యక్షులు పాపారావు, మండల అసోసియేట్ అధ్యక్షుడు పెరుమాళ్ల ప్రసాద్ పాల్గొన్నారు.

S.R.K.R. ENGINEERING COLLEGE (AUTONOMOUS)
Accredited by AICTE, New Delhi and Affiliated to JNTUK, Kakinada,
NAAC with A+ Grade, CHINNA AMIRAM (PO) :: BHIMAVARAM, W.G.Dt.
☎ 98488 23332

ADMISSION NOTIFICATION FOR CATEGORY 'B' (NON-NRI QUOTA)
Applications are invited for admission into B.Tech. under Category-B (Non-NRI Quota) for the academic year 2025-26. Candidates seeking admission may apply directly into the portal https://cets.apsche.ap.gov.in from 19-10-25 to 23-10-25 or apply directly to the institution in person.
For courses available & other details visit our website www.srkrec.ac.in. Eligibility of the candidates, Application registration fee is as prescribed by APSCHE. *Principal*

ప్రజాశక్తి ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I. P. No. 23/2024

Between :
అందె నెహ్రూ ......పిటీషనర్
మరియు
చెనమళ్ళ చంద్ర శేఖర్ వగైరా .... రెస్పాండెంట్స్

To,
రెస్పాండెంట్ 18 : గొర్రెల లక్ష్మణరావు S/o. వెంకన్న, R/o. మూలలంక, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా.

పై నెంబర్ I.P. లో 18వ రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది. 11-11-2025 నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10.30 ని. లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందు మూలంగా తెలియజేయటమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వులప్రకారం)
వాయిదా తేది :11-11-2025
జి.వి.ఎల్.నరసింహారావు
పిటీషనర్ తరపున న్యాయవాది, మచిలీపట్నం.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I. P. No. 23/2024

Between :
అందె నెహ్రూ ......పిటీషనర్
మరియు
చెనమళ్ళ చంద్ర శేఖర్ వగైరా .... రెస్పాండెంట్స్

To,
రెస్పాండెంట్ 2 : పసుపులేటి చంద్రశేఖర్ S/o. సోమయ్య, R/o. రామలక్ష్మణ నగర్ రోడ్, D.No. 25-9-245/6-2, భీమవరం, పశ్చిమగోదావరిజిల్లా.

పై నెంబర్ I.P. లో 2వ రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది. 11-11-2025 నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10.30 ని. లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందు మూలంగా తెలియజేయటమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వులప్రకారం)
వాయిదా తేది :11-11-2025
జి.వి.ఎల్.నరసింహారావు
పిటీషనర్ తరపున న్యాయవాది, మచిలీపట్నం.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISON) AT PALAKOL
E.P.No. 01/2025 in O.S.No. 51/2018

Between:
పైల శ్రీహరిబాబు ...**Decree Holder**
Vs
శృంగవృక్షం నాగ వెంకట సాయి
...**Judgment Debtor**

పై నెంబరు EP గ్రంథంలో సదరు డిక్రీ హోల్డర్, జడ్జిమెంట్ డెబిటర్‌కు ఎన్ని పర్యాయములు సదరు కోర్టు ద్వారా నోటీసులు పంపియున్నను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. సదరు జడ్జిమెంట్ డెబిటర్ అయిన శృంగవృక్షం నాగ వెంకట సాయి W/o. (లేట్) చిన్న స్వామి, డోర్ నెంబర్: 11-6-49, 4th వార్డ్, పల్లపు వీధి, పాలకొల్లు, పాలకొల్లు మండలం, ప॥గో॥జిల్లా అను Substitute Service పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు అమలు జరుపుటకు సదరు కోర్టు వారు ఆర్డరు వేసియున్నారు. సదరు EP గ్రంథములో మీకేమైనా ఆక్షేపణలున్న యెడల **ది. 23-10-2025 వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టులో హాజరయి ఆక్షేపణలు తెలుపవలెను.

పెంకి పూర్ణ రవి చంద్ర (P.P.R.C)
బి.యస్సీ., బి.ఎల్., ఎల్.ఎల్.ఎం., పీజి.డి.సి.ఏ
న్యాయవాది, పాలకొల్లు
పాలకొల్లు
ది. 17-10-2025 సెల్: 98668 47144

IN THE COURT OF 1 st ADDITIONAL DISTRICT JUDGE ELURU
E.P.NO.95/2024 in O.S.NO.3/2016

Between:
Alla Venkata Narasimha Rao
...**Decree-Holder**
And
Prasadapu Venkateswara Rao
And others ...**Judgement-Debtors**

AUCTION PUBLIATION

WHERE AS the DHR obtairned decree gainst the JDRs above named and the property of JDRs brought the below mentioned EP schedule property to sale in the above Execution petition.

WHERE AS the Honourable 1 st ADDITIONAL DISTRICT JUDGE COURT, ELURU fixed the date on 07-11-2025 for the sale of the schedule property by public auction in the court, by ordering publication of the sale for notice to the intending bidders in order to participate in the auction.

TAKE NOTICE that the persons who intended to participate in the auction for purchase of the schedule mentioned property can appear before the Honurable ourt on 07-11-2025 at 10-30 A.M on words and participate in auction.

SCHEDULE

Item No.1:
West Godavari District, Presently Eluru Dt, Eluru Sub-Registry. Eluru City an extent of Ax. 219-4-0 Square yards of site equal to 183-447 Sq.mts. situated in R.S.Nos. 77/4, 77/5 equal to T.S.Nos. 77/4,77/5 of Phiranguladibba, Muncipal 1/WP ward, Santhinagar, 9 Road, Eluru which is bounded by as follows:
East : Item No.2 joint passage site 50Ft
South : Site of Chinni Lakshni Talasi 39Ft
West : Property in S.No.77/1 50 Ft
North : Property in S.No.77/3 40 Ft
Within the said boundaries middle of an extent of Ac.219-4-0 Square yards of Vacant site.

Item No.2:
Joint passage site on the eastern side of item No. I an extent of 111-1-0 sq. yards situated in R.S.No.77/4,77/5 equal to T.S.Nos.77/4, 77/5 of Phiranguladibba, Santhi Nagar, 9 th Road, Eluru which is bounded by as follows:
East : M.Koteswara Rao, Sit to some Extent, K.M. Raghunadh and others site to some extent 100 Ft
South : Municipal Road 10Ft
West : Item No, 1 to some extent Ch. Lakshmi Tulasi to some extent 100ft
North : Site in R.S.No.77 /3 10Ft

D.H.R. VALUE Rs. 30,00,000/-
Amine Value Rs. 49,50,000/-
(As per court orders)

DEVULAPALLI SREE RAM
DEVULAPALLI KRISHNA SASTRY
Dt.13-10-2025. Advocates, Eluru